BHARATH SAMACHAR DIGITAL

30, మార్చి 2026, సోమవారం　భారత్ సమాచార్

# పోరాట యోధుడు కామ్రేడ్ పోరెల్లి దాస్



భారత్ సమాచార్, సూర్యాపేట జిల్లా: జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో పోరాట యోధుడు కామ్రేడ్ పోరెల్లి దాస్ ఆరవ వర్ధంతి జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సాగిన మహోత్తర పోరాటంలో తన తుది శ్వాస వరకు ఎర్రజెండా అడుగుజాడల్లో నడిచిన మహోన్నత గొప్ప నాయకుడు కామ్రేడ్ పోరెల్లి దాసుకి విప్లవ జోహార్లు అర్పించడం జరిగినది. నేటి యువత అమరవీరుల త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ముందు ఉండి పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వజ్జే శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్, మండల కమిటీ నాయకులు శిగ వెంకన్న, సిగ శ్రీను, జాజిరెడ్డిగూడెం కార్యదర్శి కొమ్ము విజయ్ కుమార్, జముడ గుండ్ల కృష్ణయ్య, పల్స భద్రయ్య, సంపత్ వెంకన్న, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar